కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించండి

రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తా

పరిశ్రమలు వస్తాయి.

యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం : పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి

వివరాలు మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 16 ఏప్రిల్ 2024 8పేజీలు

ప్రత్యేక హోదాతోనే ....

రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

ఇసుకతో పాటు మిమ్మల్ని కూడా అమ్మేస్తారు

సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటే గౌడ పై మండిపాటు: ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : ప్రత్యేక హోదా తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద ఎపి న్యాయ యాత్ర లో భాగంగా షర్మిలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,ప్రజలలో జోష్ ను పెంచారు. ఆమె మాట్లాడుతున్నంతసేపు ప్రజలు ఆసక్తిగా వింటూ కేరింతలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. పలమనేరు నియోజకవర్గం లో ఇసుక మాఫియా మట్టి మాఫియా మైన్స్ మాఫియా రాజ్యమేలుతుందని సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటే గౌడ కౌండిన్య నదుల ఇసుక అమ్ముకుంటున్నాడని ఈసారి ఎలక్షన్ల గెలిస్తే మిమ్మల్ని కూడా అమ్మేస్తాడని వాపోయారు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పలమనేరు ప్రజల దాహార్తి కోసం కౌండిన్య నదిలో రిజర్వాయర్ నిర్మిస్తే ఆ నదిలో ఇసుక అమ్ముకుంటూ సాగునీరు కాదు కదా త్రాగడానికి చుక్క నీరు లేకుండా చేస్తున్నాడని ధ్వజ ధ్వజమెత్తారు. కూలీనాల చేసుకొని పిల్లలను చదివిస్తే ఉద్యోగాలు లేవని వైసిపి పార్టీ నమ్మి ఓట్లేస్తే ఐదు సంవత్సరాల కాలంలో 2 లక్షల 25 వేలు ఉద్యోగాలు కల్పిస్తానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి తుంగలో తొక్కారని విమర్శించారు. కుంభకర్ణుడైన ఆరునెలలే నిద్రపోతాడని కాకపోతే ముఖ్యమంత్రి నాలుగన్నార సంవత్సరం నిద్రపోయి ఇప్పుడు మెగా డీఎస్సీ బదులు కేవలం 6 వేల పోస్టులతో దగా డీఎస్సీ నీ నిర్వహిస్తామని చెప్పడం విడ్డూరం గా ఉందన్నారు. అమ్మ ఒడి ఇద్దరు పిల్లలకు అని చెప్పి ఒక్కరికే ఇస్తున్నారని ఆర్టీసీ ధరలు ఐదుసార్లు , కరెంట్ చార్జీలు ఏడుసార్లు దీంతోపాటు గ్యాస్ హౌస్ టాక్స్, పెట్రోలు డీజిల్ ధరలు పెంచి మధ్యతరగతి మరియు సామాన్య ప్రజలకు నడ్డి విరుస్తున్నారని వాపోయారు ఆఖరికి మద్యం ధరలు కూడా అమాంతం పెంచేసి బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అమలు కు అని చెప్పుకుంటూ ఒక చేత్తో మట్టి చెంబునిస్తూ మరో చేత్తో వెండి చెంబును లాక్కుంటున్నారని

2లో

'ఇండియా' కూటమిని గెలిపించుకుందాం

అవకాశవాద రాజకీయాలకు బుద్ధి చెబుదాం

- తిరుపతి ఎన్నికల ప్రచారంలో సీపీఐ నేత పి.హరినాథ్ రెడ్డి

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 'ఇండియా' కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని... వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ అవకాశవాద రాజకీయాలకు బుద్ధి చెబుదామని కూటమి నేతలు పిలుపునిచ్చారు. ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పి.మురళి, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ కు గెలిపించాలని కోరుతూ తిరుపతి నగరం జీవకోనలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో

బీజేపీ మేనిఫెస్టో సర్వ జనులకూ ప్రమాదకరం

-ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

విశాలాంధ్ర-తిరుపతి: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు నరేంద్రమోదీ, రాజనాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ 'సంకల్ప పత్రం' పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టో సర్వజనులకూ ప్రమాదకరమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. ఓబులేసు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పది సామాజిక సమూహాలు, 14 ప్రధాన అంశాలను దృష్టిలో పెట్టుకుని సంకల్పపత్రం విడుదల చేసినట్లు బీజేపీ అగ్రనేతలు చెప్పిన మాటల్లో వాస్తవం లేదని ఓబులేసు తెలిపారు. బీజేపీ విడుదల చేసిన సంకల్పపత్రంలో పేదలకు ఉచిత బియ్యం ఇవ్వడం తప్ప... అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన అంశాలేవీ కానరాలేదన్నారు. పైగా ఎన్నికల మేనిఫెస్టోను కూడా మత ఉన్మాద పత్రంగా తయారు చేసి వదిలారని ఓబులేసు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా బీజేపీ వారి దృష్టి ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు, రాముడు, అయోధ్య చుట్టూ మాత్రమే తిరిగిందన్నారు. ఇది చాలా ప్రమాదకర పోకడగా ఓబులేసు అభివర్ణించారు. దేశంలో సంపద సృష్టించే రైతులు, కార్మికులు గురించి బీజేపీ మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి కనీస మద్దతు ధర ఇస్తామని కానీ... కరువు, కాటకాలు వస్తే ప్రత్యేక నిధి కేటాయిస్తామని కానీ... స్వామినాథన్ కమిషను సిఫారసులు అమలు చేస్తామని కానీ మేనిఫెస్టోలో ప్రకటించక పోవడం రైతుల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కార్మికులు, పారిశ్రామిక రంగానికి సంబంధించి ప్రభుత్వ రంగాలను పరిరక్షిస్తామని కానీ... బలపరుస్తామని కానీ చెప్పలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు, శ్రామిక వర్గానికి సమాన పనికి సమాన వేతనం ఇస్తామని బీజేపీ తన మేనిఫెస్టోలో ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. ప్రభుత్వ స్కీముల్లో పనిచేసే లక్షలాది మంది మహిళలకు ఊరట కల్పించడానికి వేతనం పెంచ డం.. ఉపాధి కల్పించడం గురించి బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొనలేదని ఓబులేసు తెలిపారు. దేశంలో దళితులు, మహిళలపై జరిగే దాడులను అరికట్టడానికి బీజేపీ సరైన ప్రణాళిక చెప్పలేదన్నారు. మేనిఫెస్టోలో ఇలాంటివి ఏమీ లేకుండా ఉమ్మడి పౌరస్మృతి, రాముడు చుట్టూ తిరిగితే అది సంకల్ప పత్రం కాదన్నారు. అది సర్వులను ఇబ్బంది పెట్టే దుష్ట సంకల్పపత్రం అవుతుందని ఓబులేసు అభిప్రాయపడ్డారు.

సౌండ్ ఎక్కువగా ఉన్న

ప్రచార వాహనాలు సీజ్ చేయండి

పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

: జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర -చిత్తూరు : రాజకీయ పార్టీలు వాహనాల ద్వారా నిర్వహించే ప్రచారంలో ఎక్కువ శబ్దాలు చేస్తున్న వాహనాలను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డి ఆర్ ఓ.బి.పుల్లయ్య తో కలసి 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆర్ ఓ లు, ఏ ఆర్ ఓ లు వివిధ రకాల నోడల్ అధికారులు ఎన్నికల్లో నిర్వహించవలసిన వివిధ వివిధ అంశాలపై నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రచారంలో ఉపయోగిస్తున్న ప్రచార

2లో

రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి) విమర్శించారు. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం చేస్తానని భగవద్గీత ఖురాన్ బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలపైన ఒట్టేసి అధికారం లోకి వచ్చిన తర్వాత సొంత బ్రాండ్లు పెట్టి నేడు ప్రభుత్వమే మద్యం అమ్ముతుందని వాపోయారు. ఈ మద్యం తాగడం వల్ల రాష్ట్రంలో 20 శాతం ప్రజలు గుండె కిడ్నీలు పాడై అనారోగ్యం పాలవుతున్నారని వాపోయారు. దొంగల తో దోపిడీ రాజ్యం చేస్తున్న ఈ వైసిపి రాష్ట్రంలో మైన్స్ మాఫియా, ల్యాండ్ మాఫియా సాండ్ మాఫియా తో రాజ్యమేలుతుందని విమర్శించారు. సొంత చిన్నాన్ననే చంపి హత్యా రాజకీయాలు చేయడం జగన్ కే చెల్లుతుందన్నారు. రాష్ట్రానికి బిజెపి ప్రత్యేక హోదా ఇవ్వలేదని , కనీసం రాజధాని నిర్మించలేని అలాంటి పార్టీని వైసిపి రహస్యంగా పొత్తు పెట్టుకోవడం దేనికి సంకేతం అన్నారు. చంద్రబాబు బహిరంగంగా బిజెపితో పొత్తు పెట్టుకుంటే వైసిపి మాత్రం రహస్యంగా పొత్తు పెట్టుకున్నారని ఇది ఒక ట్రయాంగిల్ లవ్ స్టోరీ లాగా ఉందని ఎదవ చేశారు రాష్ట్రంలో అధికారపక్షం ప్రతిపక్షం బిజెపికి బానిసలుగా తయారయ్యారని వారికి ఓటేసిన బిజెపికే చెల్లుతుందని విమర్శించారు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇస్తారని హామీ ఇచ్చారన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తే ఒక నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వస్తాయని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా ఇస్తానని మాటతోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మిలారెడ్డి కాంగ్రెస్ పార్టీకి వచ్చిందని విషయం అందరూ గుర్తుంచుకోవాలన్నారు. పులి కడుపున పులే పుడుతుందని పీడిత వర్గాల హక్కుల కోసం ఒక గొంతుకగా వచ్చానని వారికోసం ఒక పార్టీ ఉండాలని ఆశతో నేను కాంగ్రెస్ పార్టీలో చేరడం న్యాయమైందనన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని పేద మహిళలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఇస్తామని వృద్ధాప్య పింఛన్లు నెలకు 4000 వికలాంగ పింఛన్లు 6000 పెంచి ఇస్తామన్నారు. ఐదు లక్షల రూపాయలతో పక్కా ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. అందుకే మీ తమ్ముడు మీ బిడ్డ ఇండియా కూటమి అభ్యర్థి నల్లగుట్ల శివశంకర్ ను ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. అంతకు మునుపు సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు ఓబుల్ రాజు తో పాటు అసెంబ్లీ అభ్యర్థి శివశంకర్లు ప్రసంగించి హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సుమారు 3000 పైగా ప్రజలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులు అవరోధ రహితంగా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకువడానికి వసతుల ఏర్పాటు

: డి ఆర్ ఓ

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు సైతం తమ ఓటుహక్కును అవరోధ రహితంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని డి ఆర్ ఓ పెంచల్ కిషోర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని డి ఆర్ ఓ ఛాంబర్ నందు డి ఆర్ ఓ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు హోమ్ ఓటింగ్ కు అవరోధ రహిత ఓటింగ్ ఏర్పాట్ల పై జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ.. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా లోని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు సైతం సార్వత్రిక ఎన్నికలు-2024 సందర్భంగా తమ ఓటు హక్కును అవరోధ రహితంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ర్యా%శీ%ప్ లు, రైలింగ్, వీల్ చైర్లు, అంధులకు బ్రెయిలీ బ్యాలెట్ పేపర్లు మొదలగు సదుపాయాలు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. పోలింగ్ స్టేషన్ కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకువడానికి తగిన రవాణా సదుపాయానికి సంబంధించి పూర్తి ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభా వంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వై.శ్రీనివాస్, మెప్మా పిడి రాధమ్మ, డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీహరి, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార వాహనాలు సీజ్ చేయండి

(మొదటి పేజీ తరువాయి) వాహనాల నుండి ఎక్కువ శబ్దాలు రావడంతో ప్రజలు ఇబ్బందు లు పడుతున్నారని ఆ లాంటి వాహనాలను వెంటనే సీజ్ చేయాలని సంబందితా ఆర్ ఓ లను ఆదేశించారు.రాజకీయ పార్టీలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసుకొనుటకు ఎలాంటి పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదని, కానీ ముందస్తుగా సంబంధిత ఎస్ హెచ్ ఓ కు సమాచారం తెలియజేయాలన్నారు. ఎందుకంటే పలు రాజకీయ పార్టీలు ఒకేసారి ఇంటింటికి వెళ్లడం, ఒకే వీధిలో ప్రచారం నిర్వహించుకునే సమయంలో ఇబ్బందులు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి, పోలీసు బందోబస్తుని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 17న ఎన్నికల పరిశీలకులు జిల్లాకు రావడం జరుగుతుందని ఇప్పటివరకు ఆన్ లైన్,ఆఫ్ లైన్ ద్వారా వచ్చిన రిక్వెస్ట్ పరిమిషన్లు కు సంబంధించి పూర్తి వివరాలను మీ వద్ద ఉంచుకోవాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో క్రిటికల్,సెన్సిటివ్, సరిహద్దు గ్రామాల లో ఉన్న పోలింగ్ కేంద్రాల ను గుర్తించడం జరిగిందని,అపోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, వీడియో కవరేజ్,మైక్రో పరిశీలకులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మే 13 న జరగనున్న ఎన్నికల విధులు కేటాయించిన సుమారు 12,500 మంది ఉద్యోగుల కు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలిగించడం జరిగిందని తెలిపారు. మే 3 న పి ఓ లు,ఏ పి ఓ లు, మే 4 న ఓ పి ఓ లు,5 న పోలీసు, మైక్రో పరిశీలకులు, 6న డ్రైవర్లు, ఇతర సిబ్బంది వారికి కేటాయించిన నియోజకవర్గాలలో సంబందించిన ఆర్ ఓ ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యమాల నిర్వహించే సమయం లో పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుటకు 7 నియోజకవర్గాల తో పాటుగా చిత్తూరు పార్లమెంట్ కు సంబంధించి నియోజకవర్గాల వారికి బాక్స్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అక్కడే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 30 వేల మందిదివ్యాంగులు మరియు 85 సంవత్సరాల పైబడ్డ వారికి ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుండి ఓటు హక్కును వినియోగించుకొనడానికి అవకాశం కల్పించిందని, ఈ నెల 21 నుండి బి ఎల్ ఓ లు ఫారం 12 ను తీసుకొని ఇంటింటికి వెళ్లి సర్వే చేసి వారి ఇష్టాఇష్టాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పూర్తిగా బెడ్ పై ఉన్న వారు,నడవలేని వారు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని తెలిపారు.క్రిటికల్ బార్డర్ లో ఉన్న పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 17 71 పోలింగ్ కేంద్రాలకు కాను 1266 పోలింగ్ కేంద్రాల లోకేషన్ లో వీల్ చైర్స్ ను,పోలింగ్ కేంద్రాల వద్ద బ్యారికెట్ల ను ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. రిటర్నింగ్ అధికారి, సెక్టోరియల్ అధికారి, రూట్ ఆఫీసర్, పంచాయతీరాజ్ ఏ ఈ లతో సమన్వయం చేసుకొని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి లేవని పరిశీలించి, ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆర్ ఓ లను ఆదేశించారు. జిల్లాలో ప్రతి సంవత్సరం నిర్వహించే గంగ జాతరకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఉన్నందువల్ల మే నెల 10వ తేదీలోగాను లేదా మే 15 తేదీ తర్వాత గంగ జాతర నిర్వహించుకోవలన్నారు. గంగ జాతర నిర్వహణ సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి పర్మిషన్ తీసుకోవాలన్నారు. రోడ్లు ను బ్లాక్ చేయడం,ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు ఏర్పాటు చేయరాదన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా గంగజాతర నిర్వహించు కోవాలన్నారు అనంతరం ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు పార్లమెంటుకు అసెంబ్లీ స్థానాలకు పార్టీ అభ్యర్థుల నామినేషన్లు వేసే సమయంలోను నామినేషన్ల పరిశీలన, నామినేషన్లు ఉపసంహరణ సమయం లో ఆర్ ఓ లు చేయవలసినవి చేయకూడని అంశాలకు సంబంధించి విశ్రాంత జెసి. వి.ఆర్. చంద్రమౌళి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, వివిధ రకాల టీమ్స్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసగించిన వైసీపీ ప్రభుత్వం

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు

గొంతెత్తి ప్రశ్నిస్తే కేసులు, దాడులు: పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివిధాలా దళితులను మోసం చేసిందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. చంద్రగిరిలో దళితులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయాంలో దళితుల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన 27 సంక్షేమ పథకాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి రద్దు చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ వాళ్లకు కేటాయించిన నిధులు కూడా దారి మళ్లించారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో ఉన్న విదేశీ విద్యా పథకాన్ని జగనన్న విదేశీ విద్యగా మార్చటం దారుణమన్నారు. నాకు అన్ని కులాలు, మతాలు వారు కుటుంబ సభ్యులతో సమానమని అన్నారు. చంద్రగిరిలో కూడా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఎవరు ఎమ్మెల్యే చెవిరెడ్డి మాయలో పడొద్దని హితవు పలికారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్లను బెదిరించి రాజీనామాలు చేయించడం సరికాదు

- మాజీ ఎమ్మెల్యే ధ్వజం

విశాలాంధ్ర – గూడూరు : వాలంటీర్లను బెదిరించి రాజీనామాలు చేయించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ధ్వజమెత్తారు. సోమవారం గూడూరు గమళ్లపాలెంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లపై దౌర్జన్యం చేయడం దారుణమన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు వాలంటీర్లకు పదివేలు జీతం ఇస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ వాలంటీర్లను బెదిరించి పులకు దిగే చర్యలను వెంటనే నిలిపివేయాలన్నారు. రాజీనామా చేయాలని బెదిరిస్తే వెంటనే వాయిస్ రికార్డు కానీ, వీడియో రికార్డు కానీ చేయాలని వాలంటీర్లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను వాలంటీర్లు పాటించాలన్నారు. పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, నెలబల్లి భాస్కర్ రెడ్డి ఉచ్చూరు, వెంకటేశ్వర రాజు, ఎండీ. అబ్దుల్ రహీం, వాటంబేటి శివ కుమార్, వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 17వ తేదీ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీ కోదండ రామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. రూ. 750/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఏప్రిల్ 26వ తేదీ ఉదయం 9 నుండి 10.15 గంటల వరకు శ్రీ రామపట్టాభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

దారపోయినది

తిరుపతి సిటీ, బేరి వీధి, డి.నెం.1-1-79 లో కాపురముండు కె.ధనంజయ గారి భార్య శ్రీమతి కూరపాటి పద్మావతి అనునేను యావన్మందికి తెలియజేయడం ఏమనగా! తేది. 18.03.2024న నా యొక్క స్థిరాస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.458/1996 అను విక్రయ పత్రము తిరుపతి, ప్రకాశం రోడ్ నందు జిరాక్సు తీసుకొనుటకు వెళ్ళినప్పుడు ఎక్కడో దార పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. సదరు విషయమై తిరుపతి వెస్ట్ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు ఇచ్చియున్నారు. సదరు పోలీసువారు తేది 22.03.2024న నాట్ ట్రేసబుల్ సర్టిఫికేట్ కూడా ఇచ్చియున్నారు. కావున సదరు డాక్యుమెంట్ ఎవ్వరికైననూ దొరికిన యెడల పై కనిన అడ్రసుకు తెచ్చి ఇవ్వవలసినదిగా ప్రార్థిస్తున్నాను. అట్లు కాకుండా సదరు డాక్యుమెంట్ ద్వారా ఎవ్వరైనా ఏలాంటి క్రయ విక్రయములు చేసిన యెడల అట్టివి చట్టరీత్యా ఎంతమాత్రము చెల్లనేరవు. అట్టివారిపై నేను తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులుగుదురని హెచ్చరించడమైనది.

కూరపాటి పద్మావతి

తిరుపతి

టీడీపీలో చేరిన రజక సంఘం నేతలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రజక కులవృత్తుల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సంజాకుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం పలువురు రజకసంఘం నేతలు, సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... రజక సోదరులు టీడీపీకి కంచుకోటగా ఉంటూ రాబోయే ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రజకులకు అవసరమైన కమ్యూనిటీ హాలు... రజక కాలనీ, దోబీ ఘాట్ లో పునర్నిర్మాణం వంటివి చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇక రజకులు మాట్లాడుతూ... తామంతా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దుర్గ, మల్లికార్జున్ (ఐలు) దూండీ, దొడ్డిపల్లి మురళి, దొడ్డారం సురేష్, వినయ్, సంజాకుల భాస్కర్, దొడ్డారం గోపి, అశోక్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 76వ జయంతి వేడుకలు సోమవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఈ వేడుకలు జరిపారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ ముందుగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు. ఊరందూరులో టీడీపీ నాయ కులు ఏర్పాటు చేసిన కేక్ ను బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. కార్గిల్ సెంటర్ లో జావీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. గాలి గోపురం వద్ద మునికృష్ణ, కిట్టు, గుర్రప్ప శెట్టి ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం జరిగింది. ఇక్కడ కూడా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హాజరయ్యారు. అంబలి స్వామి వద్ద ఎస్టీ విభాగం నేత సుబ్బయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. బీపీ అగ్రహారంలో పోలూరు శ్రీనివాసులు రెడ్డి, ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పల్లంపేట టీడీపీ కార్యాలయం వద్ద చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు, గోపాలన్న అభిమానులు పాల్గొన్నారు.

బీసీవై పార్టీ గెలుపుతోనే ప్రజా సంక్షేమం

విశాలాంధ్ర - పుంగనూరు: బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రా యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం రోజున పులిచెర్ల మండలంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది వారు ఇంటింటా తిరుగుతూ ప్రజలతో మమేకమౌతూ బీసీవై పార్టీ గెలుస్తేనే ప్రజాసంక్షేమం లభిస్తుందని వాడవాడాలా ప్రచారం చేయడం జరిగింది ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో పాడి రైతుల అభివృద్ధి కోసం పాడి పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు రైతన్నల కోసం ఎప్పటికప్పుడు రైతులు అవసరమైన ఎరువులు మందులు అన్నీ కూడా రైతులు కి అందించడం జరుగుతుందన్నారు ఏర్పాటు చేసి చెరుకు రైతులు ఆదుకోవడం జరుగుతుందని తెలియజేశారు మరీ ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం కోసం పతాంజలి లాంటి పెద్ద పరిశ్రమలను తీసుకొని రావడం జరుగుతుందని వాడవాడలో ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ నాయకులు సుబ్రమణ్యం రెడ్డి హర్ష నక్క ఈశ్వర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వైసిపి ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని 31 వ వార్డు పరిధిలో వార్డు కౌన్సిలర్ ఆదిలక్ష్మి భర్త వైసిపి సీనియర్ల నాయకులు పెయింట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం రోజున ఇంటింటా వైసిపి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఆయన ప్రజలతో మమేకమౌతూ నవరత్నాల అమలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రతి ఇంటికి వైయస్సార్ పార్టీ ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరడం జరిగిందని వాటిని ప్రజలు గుర్తించుకుని వైయస్సార్ పార్టీకి 2024 ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు అదేవిధంగా 31 వ వార్డు పరిధిలో కరుణ విపత్తులో కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నిధులతో ఖర్చు చేసి వార్డు ప్రజలను కాపాడుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా వరద ముప్పు వచ్చినప్పుడు కూడా ప్రజలందరిని సురక్షిత స్థానానికి చేర్చి వారు కావాల్సిన మౌలిక వసతులు అన్నిటిని రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అందించడం జరిగిందన్నారు వార్డులో ఇప్పటివరకు దాదాపు మూడు కోట్ల రూపాయలు వర్కులు పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా అభివృద్ధి చేశామన్నారు ఎంపీ పెద్దిరెడ్డి మిధున్రెడ్డి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజలకు త్రాగునీరు దువా రాకపోకులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు ఇలా మన కోసం మన సంక్షేమం కోసం పాటుపడే ఇద్దరి నాయకులకు మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

విదేశీ విద్యను ప్రోత్సహించేందుకే యూనివర్సిటీ ఆఫ్ లీ సేస్టర్‌తో ఒప్పందం

- అపోలో యూనివర్సిటీ ప్రతినిధులు

విశాలాంధ్ర -చిత్తూరు : విదేశీ ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకే అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి బ్రిటన్ కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లీసేస్టర్ తో ఒప్పందం కుదుర్చు కున్నట్లు చిత్తూరు అపోలో యూనివర్సిటీ ఇంచార్జ్ పి నరేష్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం స్థానిక మురకంబట్టులోని అపోలో యూనివర్సిటీ సమావేశ మందిరంలో యూనివర్సిటీ ఆఫ్ లీ సేస్టర్ ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తమ రెండు యూనివర్సిటీల ఒప్పందం మేరకు రానున్న విద్యా సంవత్స రంలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రాంను ప్రారంభిస్తు న్నా మని తెలిపారు. మూడు సంవత్సరాల కాల పరిమితి గల ఈ కోర్సుకు ఇంటర్మీడియట్ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యా ర్థులు అర్హులన్నారు. ఇందుకు సంబంధించి 120 సీట్లతో తొలి ఏడాది కోర్సు ప్రారంభమవుతుందన్నారు. అందులో భాగంగా తొలి రెండు సంవత్సరాలు చిత్తూరు అపోలో యూనివర్సిటీలో, మిగిలిన చివరి ఏడాది లీ సేస్టర్ యూనివర్సిటీలో విద్య అభ్యసించాల్సి ఉంటుందన్నారు. చివరి ఏడాది బ్రిటన్ లోని లీ సేస్టర్ యూనివర్సిటీ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తుందన్నారు. సంబంధిత సర్టిఫికెట్ ఆధారంగా విద్యార్థులు ఆకర్షణమైన వేతన ప్యాకేజీ తో ఉద్యోగం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు తమ మూడు సంవత్సరాల కోర్సుకు సంబంధించి చెల్లించాల్సిన ఫీజుల మొత్తాన్ని, తమతో ఒప్పందం కుదుర్చుకున్న బ్యాంకుల ద్వారా రుణం మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బాగా ఎదగాలని ఆయన కోరారు. అనంతరం కోర్సు కు సంబంధించిన బ్రోచర్స్ ను ఆవిష్కరించారు. కాగా ఈ సమావేశంలో యూనివర్సిటీ ఆఫ్ లీ సేస్టర్ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెన్రీటా ఓ కార్నర్, లీ సేస్టర్ యూనివర్సిటీ ప్రతినిధి కెర్రీలా, అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ బట్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోతరాజు, చిత్తూరు అపోలో యూనివర్సిటీ పీఆర్వోలు కమ్రుద్దీన్, ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటు

సిబ్బంది త్వరగా సర్వే పూర్తి చేయాలి : తహసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- రాష్ట్రంలో లోక్?సభ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికలు దగ్గర పడుతున్న సమయం లో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఓటు హక్కు వినియో గించుకునేందుకు పోస్టల్? బ్యాలెట్? ప్రక్రియ పై అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల అధికారి తహసిల్దార్ మహమ్మద్ అలీ పేర్కొన్నారు, మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ వచ్చేనెల మే 3వ తేదీన నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఎన్నికల విధుల్లో భాగస్వామ్యంలో ఉద్యో గులు, కేంద్ర సర్వీసులు పనిచేసే సిబ్బంది, దివ్యాంగులు,85 సంవత్స రాలు పైబడిన వృద్ధులు, అనారోగ్య కారణంతో మంచానికే పరిమిత మైన దీర్ఘకాలి వ్యాధిగ్రస్తులు, బుద్ధిమద్యం కలిగిన వ్యక్తులు తమ ఓటు హక్కును ఇంటి వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగిం చుకోవచ్చు నన్నారు. మండలంలోని బిఎల్వోలు ఇంటింటికి సర్వే 85 సంవత్స రాలు కలిగిన వయవృద్ధులు దివ్యాంగులు బుద్ధిమాంద్యం కలిగి వారు ఉపయోగించుకోలేని అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఇంటింటికి వెళ్లి ఈనెల 3వ తేదీ నుంచి సర్వే చేసి 8వ తేదీ లోపల నివేదికలు సమర్పించాలని కోరారు. నివేదికల సమర్పించి. సర్వే ద్వారా గుర్తించి నివేదిక అందించిన ప్రకారం వారు ఇంటి వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ అవకాశం ఉపయోగపడుతుందని వెల్లడించారు. సాధారణ పోలింగ్ ఇచ్చేది కన్నా నాలుగు రోజులు ముందుగానే వివరాలు పూర్తి చేసి ఎన్నికల సంఘానికి సమర్పించాలని కోరారు. ఎన్నికల సంఘం వెసులుబాటు ఇచ్చింది. కొంత మంది వయోవృద్ధులు, దివ్యాంగులు మాత్రమే దీని ద్వారా ఇంటి నుంచి ఓటు వేయవచ్చునన్నారు. ఈ సమావేశంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ చంద్రబాబు నాయుడు, సీనియర్ అసిస్టెంట్, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తడ కండ్రిగలో మజ్జిగ చలివెంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - తడ : తడ కండ్రిగ బజారు కూడలిలో పాలా చెల్లయ్య జ్ఞాపకార్థం పాలా ఎల్లయ్య సేవాసమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రా న్ని పాలా గోపి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలా గోపి మాట్లాడుతూ మానాన్న జ్ఞాపకార్థం గత 12 సంవత్సరంలు గా వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు నాకున్న స్తోమతను బట్టి ప్రతి ఏడాది మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నానని ఇంకా కొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎండలకు ప్రజల దాహాన్ని తీరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మదీనా కాలనీ కి చెందిన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కైగల్ ప్రాజెక్టు ఊసేలేదు

- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డి పల్లి మండలం కైగల్ గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన కైగల్ ప్రాజెక్టు నిర్మాణం ఊసే లేదని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి అన్నారు.సోమవారం స్థానికంగా తెలుగు యువత అధ్యక్షులు భువన చంద్ర గౌడ్ ఏర్పాటుచేసిన యువత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తాము మంత్రిగా ఉన్న సమయములో కైగల్ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారం భించే సమయములో ఎన్నికలు రావడంతో ప్రాజెక్టు నిర్మాణం ఆగిపో యిందని అన్నారు ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవ త్సరాలు అవుతున్నప్పటికీ ప్రస్తుతప్రభుత్వం కైగల్ ప్రాజెక్ట్ సం బంధించి ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కైగల్ ప్రాజెక్టు పూర్తి అయితే రైతులు ప్రజలు తాగునీటి సాగునేటి సదుపాయాన్ని పొందగలరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో యువ తను పట్టించుకోకుండా ఏ విధమైన ఉద్యోగ అవకాశాలు కల్పించ కుండా రాష్ట్రంలో 30వేలు మందికి ఉపాధి కల్పించిన అమర్ రాజ ఫ్యాక్టరీను తెలంగాణకు పంపించిన ఘనత జగన్ కే దక్కు తుందని ఆరోపించారువైకాపా నాయకుల కు, కార్యకర్తలకు కర్ణా టక మద్యం అమ్ముకొనే ఉపాధి కల్పించిన ఘనత జగన్ కే దక్కు తుందని అన్నారు.చిత్తూరు జిల్లాలో ఈ 5 ఏళ్ల వైకాపా ప్రభుత్వంలో ఒక ఇండస్ట్రీ అయిన వచ్చిందా అన్నా రు.తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే కైగల్ ప్రాజెక్టు, పెర్ణంబొట్టు రోడ్డు, ఇండ స్ట్రీస్ తీసుకోరావడానికి కృషి చేస్తామని అన్నారు.యువత కొద్ది రోజులు కష్టపడితే... మీ కోసం 5 ఏళ్ళు కష్టపడుతామని అన్నా రు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల చదివేపా అధ్యక్షులు కిషోర్‌గౌడ్,కార్యదర్శిసుబ్రహ్మణ్యంశెట్టి, పలమ నేరు నియో జకవ ర్గం అధ్యక్షులు భువనచంద్ర గౌడ్, జనసేన మండల నాయకులు దిలీప్,నాయకులుజ నసేననా యకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

ఈ రంగులకు కోడ్ మాకు వర్తించదు

విశాలాంధ్ర- గుడిపాల : ఎన్నికల కోడ్ వచ్చి నెల కావచ్చినా మార్చని రంగులు. గుడిపాల మండలంలోని కుప్పగానపల్లి పంచాయతీ లో బుస్స్ స్టాప్ వద్ద ఉన్న భవనానికి వైసీపి రంగులు ప్రతినిత్యం ప్రజలకు దర్శనమిస్తున్న అధికారులకు మాత్రం కనిపిం చలేదా? లేక తొలగించడంలో నిర్లక్ష్యమా? పట్టించుకోని ఉన్న అది. కారులు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకో వల్సిందిగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నారు.

సమాచారం లేకనే ప్రచారమా

- అసంతృప్తి నాయకులు నిరసన

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- సార్వత్రిక ఎన్నికలలో నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గం అభ్యర్థి నూకతోట రాజేష్ ప్రచారంలో భాగంగా అంతర్గత వర్గం నిరసన తెలిపిన సంఘటన మండలంలో సోమవారం ఎన్నికల ప్రచారం నేపథ్యంలో కల్లివెట్టు గ్రామంలో చోటు చేసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి అన్ని విధాల సేవలు అందిస్తూ పార్టీ మనుగడకోసం సేవలందించిన మమ్మల్ని విస్మరించి ప్రచార సమాచారం లేకనే ఎన్నికల ప్రచారంలోకి ఎలా వస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్ తో పాటు కొంత మంది గ్రామస్తులతో నిరసన చేపట్టారు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన మనుగడను సమాప్తం చేసుకునే పరిస్థితి కనిపిస్తున్నది. కొత్త అభ్యర్థి గ్రామంలో వైకాపా కార్యకర్తలను చోటా నాయకుడును గుర్తించ లేక పోతున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్న మమ్మల్ని పక్కనపెట్టి కొత్త వర్గానికి చెందినటువంటి వ్యక్తులతో ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. నాలుగు వర్గాలు.. ఎనిమిది నిరసనలు' అన్న నినాదంతో కొత్త నాయకులు ముందుకు వెళ్తున్నట్లు స్పష్టమవుతున్నదన్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ప్రతి చోటా నాయకుడు అవసరమన్నారు,పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసినా తమకు గుర్తింపు లేదని ఒక వర్గం వాపోతుంటే.. మరోవర్గం కొత్తగా పార్టీలో చేరిన వారికి అధిష్ఠానం ప్రాధాన్యం ఇస్తున్నదని వారు వాపోయారు.

సత్యవేడులో టిడిపి కార్యాలయానికి ప్రారంభోత్సవం

విశాలాంధ్ర- సత్యవేడు: నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో సోమవారం టిడిపి అధికారిక కార్యాలయాన్ని ఆపార్టీ నియోజకవర్గ అభ్యర్థి,ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు.సోమవారం సత్యవేడు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిమూలం శాస్రోత్తంగా పూజలు నిర్వహించి టిడిపి పార్టీ కార్యాలయానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియల భాగంగా పార్టీ కార్యకలాపాల కోసం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . రాష్ట్రంలో ప్రస్తుతం టిడిపికి 1982 గాలి వీస్తోందని,ఈ గాలిలో వైసిపి కొట్టుకుపోవడం ఖాయమని తెలిపారు.నాయకులు కార్యకర్తలు ఏకతాటిపై వచ్చి సైనికుల పనిచేసి పార్టీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు.అబ్జర్వర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆదిమూలంను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు.పార్టీ కుటుంబం లాంటిదని ఇందులో అలకలు,కోపాలు సహజమే అన్నారు.నాయకులు కార్యకర్తలు భేషజాలు వీడి పార్టీ గెలుపు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సుధాకర్ నాయుడు, రామాంజులు నాయుడు, గోపీనాథ్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రోశయ్య, ఇళంగోవన్ రెడ్డి, సతీష్ నాయుడు,తిరుమలరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పరమశివం, నాగరాజు యాదవ్, మురళి, కన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మూకుమ్మడి రాజీనామాలు చేసిన వాలంటరీలు

విశాలాంధ్ర- పెళ్లకూరు : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం 24 గ్రామపంచాయతీలు 13 సచివాలయాల నుండి మొత్తం 218 మందికి గాను 216 మంది స్వచ్ఛందంగా తన రాజీమా పత్రాలను ఎంపీడీవో అన్నపూర్ణ రావు గారికి అందజేయడం జరిగినది. అనంతరం చాగనం లలితమ్మ భాస్కర రావు చారిటబుల్ ట్రస్ట్ భవనం నందు జరిగిన రాజీనామాసం చేసిన వాలంటీర్ల ఎంపీపీ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశమై పలువురు వాలంటీర్లు మాట్లాడు చూ నిన్నటిదాకా మాకు నిబంధనలు వర్తించాయని, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని, మునిపుటికన్నా ఎక్కువ మెజారిటీతో ఘన విజయాన్ని అందించడానికి ప్రధాన పాత్ర పోషిస్తామని అందుకు అహర్నిశలు శ్రమిస్తామని పలువురు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యానారాయణరెడ్డి ఈ సందర్భంగా వాలంటరీ ఉద్దేశించి మాట్లాడుతూ మీరందరూ కలిసికట్టుగా స్వచ్ఛందంగా రాజీనామా చేసినందుకు అభినందిస్తున్నానని, మొత్తం216 మంది ఒకేరోజు రాజీనామా చేసి వైసిపి పార్టీ ఓం విజయానికి కృషి చేస్తానని చెప్పడం చాలా సంతోషంగా ఉందని మీ అందరి కృషి వల్ల సూళ్లూరుపేట నియోజకవర్గంలో మూడోసారి కిలివేటి సంజీవయ్య ,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రెట్టింపు జీతాలతో మీ అందరినీ తిరిగి వాలంటరీగా తీసుకోబడుతుందని పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించే విధానం మన మండలం నుంచి ప్రారంభం అవుతుందని దానికి నా వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చాడు, ఈ కార్యక్రమంలో రఘు నాయుడు,పాలూరు మహేందర్ రెడ్డి, . లింగమ నాయుడు,హరి రెడ్డి, గడ్డం వెంకటకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అట్ల కృష్ణయ్య, జితేంద్ర, వెళ్ళు. మోహన్, వినోద్ రెడ్డి, వీర కుమార్, చక్రపాణి ,చంద్రయ్య, బాలసుబ్రమణ్యం, గోపాలయ్య, కుమారస్వామి,సీనియర్ నాయకులు, ఎంపీటీ పాల్గొనడం జరిగింది.

మంచి మనసుతో ఆశీర్వదించండి

-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మంచి మనసుతో ఆశీర్వదించాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 11,13వ వార్డులో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారన్నారు. వైసీపీని ఇంటికి పంపించాలన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. వైసీపీ నేతల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దన్నారు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమన్నారు. వాలంటీర్లు యధా విధిగా చంద్రబాబు కొనసాగిస్తారన్నారు. వాలంటీర్లకు రెట్టింపు జీతాలు ఇస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. ఎన్డీయే కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జి కంఠా రమేష్, దశరథాచారి, కాసరం రమేష్, రేణుకదేవి, షాకీరాలీ, ఖాదర్ బాషా, అస్మత్, లోకేష్, బాలాజీ, జనసేన కొట్టే సాయి, మహేష్, కుమార్, బీజేపీ అమర్నాద్, ఢిల్లీప్ కుమార్, శైలజ, సుకుమార్, వెంకటేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- సార్వత్రిక ఎన్నికలలో ప్రచారంలో భాగంగా సత్యవేడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకతోట రాజేష్ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయండి అన్నా నినాదంతో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలంలో తలారివెట్టు, కల్లివెట్టు, వేణుగోపాలపురం, నెలవాయి, వెస్ట్ వరత్తూరు, పంచాయతీల పరిధిలోని గిరిజన కాలనీలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారు, ఈ ఎన్నికలలో ఆయన్ని మళ్లీ సీఎంగా చేసుకోవడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని సత్యవేడు నియోజకవర్గం వైయస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకతోట రాజేష్, ఓటర్లను వేడుకున్నారు,ఈఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్యన జరగుతున్నాయన్నారు అందులో పేదవాడి పక్షాన వైఎస్ జగన్ నిలువగా, పెత్తందారుల పక్షాన టీడీపీ, ఇతర మిత్రపక్షాలు ఉన్నాయన్నారు.ప్రతిపక్ష నాయకులు ఉమ్మడి కూటమి కుట్రలతో దుండగులుతో దాడికి పాల్పడ్డారు, ఇద్దరి మధ్యన తేడా గమనించి వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, మండల పార్టీ కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి, వైస్ ఎంపీపీ బండి మునికృష్ణారెడ్డి,ఆరణి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు మునిరత్నం నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, సింగల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, జిల్లా పార్లమెంటరీ బీసీ సెల్ కార్యదర్శి కేఎం రాజా, నిరంజన్ రెడ్డి, తులసి యాదవ్, శంకర యాదవ్, మాజీ సర్పంచ్ గెడితొట్టి గురవయ్య, సోషల్ మీడియా మండలకో కన్వీనర్ ప్రసాద్ పాల్, తలారివెట్టు గ్రామ సర్పంచ్ ప్రసాద్, నాయకులు కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు,

చిత్తూరు అసెంబ్లీ నియోజవర్గం టిడిపి మేనిఫెస్టో విడుదల

విశాలాంధ్ర - **చిత్తూరు:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నిర్దేశించిన ఎన్నికల మేనిఫెస్టోను చిత్తూర్ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ తో పాటు ఇతర టిడిపి బిజెపి జనసేన నేతలు విడుదల చేశారు. చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో చిత్తూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాము నిర్దేశించిన మేనిఫెస్టోను ఆరు నెలల కాలంలో అమలయ్యే విధంగా కృషి చేస్తామన్నారు చిత్తూర్ నియోజవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ మేనిఫెస్టోను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ,మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ ,మాజీ మేయర్ కటారి హేమలత టిడిపి నేతలు చంద్రప్రకాష్, సురేంద్ర కుమార్, మోహన్ రాజ్. బిజెపి నేతలు మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, చిట్టిబాబు, శ్రీనివాసులు జనసేన నేతలు కవిత, దయారామ్ పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 75వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలను శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కోలాహలంగా సోమవారం జరుపుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు బొజ్జలగోపాల కృష్ణారెడ్డి 75 జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ బి.సి సెల్ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి అధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి విచ్చేశారు. అనంతరం బి.పి అగ్రహారం కూడలి వద్ద బొజ్జల సుదీర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పొలూరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బొజ్జల గోపాలన్న ఏవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గన్ని అభివృద్ధి చేశారో అంతకు మించి సుధీర్ అన్న అభివృద్ధి చేస్తారని, ప్రజల దగ్గర తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటారని, రాబోయే ఎన్నికల్లో సుధీర్ అన్న అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని, వైసీపీ అరచకపాలకు ముగింపు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, పట్టణ ప్రదాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ వెంకట రమణ, తులసి, రుకేష్, షఫీ, యశ్వంత్, మునిరాజా, బాలయ్య, హరి, రామయ్య, ఆది తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలోని పాలమాల పంచాయితీలో ఉన్న పచ్చులమ్మ కాలనీకి చెందిన బాలాజీ 35 నీట మునిగి మృతి చెందిన సంఘటన సోమవా రం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, పల్లమాల పంచాయతీలోని పచ్చాలమ్మ కాలనీలోని గిరిజన కాలనీలో వాసముంటున్న బాలాజీ కి భార్య ముగ్గురు ఆడబిడ్డలు ఉన్నారు, ఆదివారం సాయంత్రం సమీపాన ఉన్న చెరువు లోకి చేపల వేటకు వెళ్లాడు, గిరిజనులు చెరువు వద్దకు వెళ్లి వెతికారు రాత్రి కావడంతో ఏమి చేయలేక సోమవారం ఉదయం చెరువు లో గాలించగా బురదలో కూరుకుపోయి మృతి చెందాడని వివరించారు, కొయ్య బొమ్మల పని చేసి జీవనం కొనసాగిస్తారు, కుటుంబ భారాన్ని మోస్తున్న బాలాజీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ముగ్గురు కుమార్తె బోరునా విలపిస్తున్నారు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

వచ్చేది రామరాజ్యం: ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర – తిరుపతి : ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందారే కానీ తిరుపతిని అభివృద్ధి పరచలేదని తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రారంభించిన పనులు పూర్తి అయ్యాయే రాష్ట్ర ప్రభుత్వ నిధులు తెప్పించి ఒక్క పని కూడా భూమన కరుణాకర్ రెడ్డి చేయలేదని ఆయన విమర్శించారు. సోమవారం ఉదయం రెండు, నాలుగు డివిజన్లలో తెలుగుదేశం,బిజెపి, జనసేన నేతల సందడి మధ్య ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం చేశారు. టిడిపి క్లస్టర్ ఇన్ చార్జ్ కృష్ణ యాదవ్ నేతృత్వంలో ప్రచారం జరిగింది. మహిళలు అడుగడుగునా హారతులు పడుతూ ఆరణి శ్రీనివాసులకు తిలకం దిద్ది గెలుపు నీదేనంటూ భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టిటిడిని, మున్సిపల్ కార్పోరేషన్ ను గుప్పింట్లో పెట్టుకుని దందాలు సాగించారని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. నిజం మాట్లాడితే పోలీసులను అడ్డంపెట్టుకుని వేధింపులకు గురిచేసిన భూమన కరుణాకర్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని గుర్తించుకోవాలని హెచ్చరించారు. రావణ రాజ్యం పోయి త్వరలో రామరాజ్యం ఏర్పాటు ఖాయమని ఆరణి శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్ ను ఆశయ సాధనకు తిరుపతిలో ఎమ్మెల్యేగా జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. అలాగే పార్లమెంట్ కు కమలం గుర్తుపై ఓటేసి వరప్రసాద్ ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, సంజయ్, ఊక విజయ్ కుమార్, జేబి శ్రీనివాస్, పులుగోరు మురళి, ఆర్మీ మునికృష్ణ, చిన్నబాబు, పాటకం వెంకటేష్, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి పాల్గొన్నారు.

చేనేత కార్మిక యూనియన్ ధర్నా

విశాలాంధ్ర – వరదయ్యపాలెం: వరదయ్యపాలెంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ముట్టడించిన చేనేత కార్మికుల చేనేత కార్మికులకు ముద్ర రుణాలు మంజూరు చేయకుండా ఏడాదిగా తిప్పించుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంక్ అధికారుల తీరుపై చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా ధర్నా చేస్తున్న కార్మికులపై మేనేజర్ అనుచిత వైఖరి.. కూర్చొన్న వారిని కాళ్ళతో నెట్టుతూ ఇక్కడ నుంచి లేయండి అంటూ దురుసుగా వ్యవహరించడం పై కార్మికుల ఆగ్రహం ఫీల్డ్ ఆఫీసర్ హామీతో ధర్నా విరమించారు.

డీపిఓలో పోలీస్ సిబ్బంది పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తాం

జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

విశాలాంధ్ర–గంగాధరనెల్లూరు : డీపీఓ ఆఫీస్ లో పోలీస్ సిబ్బందికి సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. గంగాధర నెల్లూరు పోలీస్ స్టేషన్ ను సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను, కేసు డైరీ మరియు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు సీఐ శంకర్, ఎఎస్ఐ ఆంజినేయులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

35మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర – గూడూరు: నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ గెలుపుకు మేము సైతంఅంటూ 35మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను మున్సిపల్ కార్యాలయంలో అందించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ నివాసానికి చేరుకున్నారు. మేరిగ మురళీధర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. వైసీపీ నాయకులు వాలంటీర్లను అభినందించారు.

ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతి జిల్లా తిరుపతి డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన కే బాలాజీకి దుశాలువతో శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎస్టియు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు కే ధనంజయ నాయుడు మరియు తిరుపతి జిల్లా ఎస్టియు ప్రధాన కార్యదర్శి జగన్నాథం, రాష్ట్ర కౌన్సి లర్గిరాయి వేణుగోపాల్, డివిజన్ కన్వీన ర్ వాసు, నాయకులు మురళి, రమేష్ నాయక్, శ్రీనివాసులు, రఘు, రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు పాల్గొన్నారు

అభివృద్ధికి నోచుకోని దళిత వాడలు

విశాలాంధ్ర–గుడిపాల : గుడిపాల మండలంలోని పలు దళిత వాడలు గత 5 సంవత్సరములుగా అభివృద్ధి అంటే ఏమో బటన్ నొక్కు దుగా ఉన్నట్లుండి అని పాపసముద్రం దళితవాడకు చెందిన జయపాల్ విల్సన్ అన్నారు. త్రాగు నీరు మరియు డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, అసలు పంచాయతి వ్యవస్థలు ఉన్నాయో లేవో తెలియడం లేదు అని చెప్ప దానికి మా దళితవాడలే నిదర్శనమని అభివృద్ధి అంటే ఉట్టి పడేలా ఉన్నాయని అన్నారు. బటన్ నొక్కి నేరుగా కథా లో నగదు జమచేస్తే మరి త్రాగు నీరు పరిస్థితి, మురుగునీటి కాలవుల పరిస్థితి పట్టించుకోని వైనం అభివృద్ధి కాదని మండి పడ్డారు. మురునీటి కాలవుల సుబ్రపరచక దోమలతో, దుర్గంధ వాసనలతో నిత్యం అనారోగ్యాని గురవుతున్న వారిలో ఎక్కువ శాతం దళితవాడల్లో ఉన్నారని ఈ ఎన్నికల తరుణంలో నైనా కనీసం వీటిపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవల్సిందిగా కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర – వెంకటగిరి: వెంకటగిరి పట్టణంలో 1వ వార్డు చెందిన కిలానూరు ఈశ్వరయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆ కుటుంబానికి అంత్యక్రి యలకు ఖర్చులకు 15000 రూపాయలు ఇవ్వడం జరిగింది. పై కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్, 10 క్లస్టర్ ఇంచార్జ్ అవ్వారు సత్యనారాయణ, 1 వార్డ్ ఇంచార్జ్ యాళ్ల సంజీవయ్య,1 వార్డ్ బూత్ కన్వీనర్ పిచ్చుక నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని నారాయణ, అనగాని బాలకృష్ణ, సత్తల గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తడలో కేంద్ర సాయుధ బలగాల కవాతు

విశాలాంధ్ర – తడ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుత ఓటింగ్‌ను కాంక్షిస్తూ తడ తడ కండ్రిక గ్రామాలలో సోమవారం రాత్రి కేంద్ర సాయుధ బలగాలు కవాతును తడ ఎస్సై పి నరసింహా రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛాయుత ఓటింగ్‌పై భరోసా కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలతో ర్యాలీ నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ ర్యాలీ తడ కండ్రిగ బజారు వీధుల గుండా కాళహస్తి రోడ్డు నుండి తడ జడ్పీ హైస్కూలు వీధి తడ గ్రామ పురవీధుల నుండి, దళితవాడ గుండా తడ ఎలిమెంటరీ స్కూల్ విధి మీదుగా జాతీయ రహదారిలో కవాతు నిర్వహిస్తూ బోడి లింగాలపాడు గ్రామాల్లో కవాతు నిర్వహించారు ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడటమే కవాతు ముఖ్య ఉద్దేశ్యమని, శాంతిభద్రతలను పరిరక్షించడానికి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయమని ఎస్సై పేర్కొన్నారు.

ఏటీఎం ప్రారంభం

విశాలాంధ్ర– శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ప్రాంగణంలోని నాలుగవ గేటు వద్ద సోమవారం యూనియన్ బ్యాంకు ఏటీఎం ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నాలుగవ గేటు వద్ద యూనియన్ బ్యాంకు ఏటీఎం ప్రారంభిస్తున్నామన్నారు. ముక్కంటి భక్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఏకాంబరం, యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్, డీజీఎం గాలి రాంప్రసాద్, శ్రీకాళహస్తి యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజరు అంకెం హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదరణను చూసి ఓర్వలేకే

సీఎం వైఎస్ జగన్ పై దాడి:చీలేపల్లి రవి

విశాలాంధ్ర – కుప్పం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేకే టిడిపి గుండాలు హత్యాయత్నానికి పాల్పడ్డారని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చీలేపల్లి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై రాళ్ల దాడి జరిగిందని సమాచారం తో విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఆయన్ని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక పిరికిపందలా దాడి చేయించారని ఆరోపించారు . విద్యార్థుల ఆశా కిరణం విద్యార్థుల భవిష్యత్తు శ్రగన్మోహన్ రెడ్డికి ఎలాంటి హాని జరగదని మంచి చేసే నాయకుడికి ఎప్పుడు దేవుడు తోడుంటాడని ఆశిస్తున్నట్లు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చీలేపల్లి రవి అన్నారు.

పురవీధుల్లో ఊరేగిన స్వామివారు

విశాలాంధ్ర – కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీరామనవ మీ ఉత్సవాలు టీటీడీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ఊంజలసేవ నిర్వహించే అనంతరం పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట మహిళలు స్వామి వారికి కర్పూర హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అధికారి రమేష్ బాబు, టిటిడి సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి అధికారులతో తాసిల్దార్ సమావేశం

విశాలాంధ్ర – తడ : తడ తాసిల్దార్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులతో సోమవారం తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హోం ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. 85 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి హోమ్ ఓటింగ్ ఈ ఏడాది నుంచే కల్పిస్తున్నట్లు వారికి వివరించారు. హోమ్ ఓటింగ్ ఎలా అప్లై చేసుకోవాలో వారికి అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్ల పెండింగ్ క్లైమ్ ని పూర్తి చేయడం ,స్వీప్ కార్యక్రమం ను ప్రతి బూత్ స్థాయిలో నిర్వహించడం గురించి చర్చించడం మొదలైన అంశాలపై సమావేశం నిర్వహించారు.

18 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర–పెద్దపంజాణి : మండలం లోని శంకర్రాయలపేట గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న 18 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సేవలు చేశామని కరోనా టైంలో తమ ప్రాణాలను పణంగాపెట్టి ప్రజలకు సేవ చేశామని వారు తెలిపారు. ఇంతటి సేవాభాగ్యం మాకు కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడకి కృతజ్ఞతలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే.వెంకటే గౌడ గెలుపు కొరకు వాలంటరీ ఉద్యోగాలకు ఉమ్మడిగా రాజీనామా చేసామన్నారు.

మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్ష : జిల్లా ఎన్నికల అధికారి

ప్రసార మాధ్యమాల్లో రాజకీయ పార్టీల ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర – తిరుపతి : ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా ప్రసార మాధ్యమాల్లో రాజకీయ పార్టీల ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు కలెక్టర్ గారు చైర్ పర్సన్ ఎంసిఎంసి హోదాలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా ప్రసార మాధ్యమాల్లో రాజకీయ పార్టీల ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలను ప్రసారం చేసేందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు ఏడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసిఎంసి కమిటీ సదరు ప్రచార అంశాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఉన్నచో అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు తప్పనిసరిగా ఎంసిఎంసి నుండి అనుమతి పొందిన తరువాతనే ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 258 ప్రతికూల వార్తలు పత్రికల్లో రాగా అందులో 251 వాటిపై చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటి వరకు అందిన రాజకీయ పార్టీల ప్రకటనలకు, ప్రచార కంటెంట్ కు 19 వాటికి ముందస్తు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. టెలికాస్ట్ సర్టిఫికేట్ పొందిన తరువాత మాత్రమే టీవీ/కేబుల్/రేడియో/ప్రచార వాహనాల్లో ప్రకటనలు ఇవ్వాల్సి వుంటుందని, టెలికాస్ట్ సర్టిఫికేట్ లేని ఎన్నికల ప్రకటనలు ఎవ్వరూ ప్రదర్శించరాదన్నారు. అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ ను సంబంధిత ప్రకటనపై తప్పక సూచించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని అన్ని ప్రసార మాధ్యమాలు గమనించాలని సూచించారు. ప్రింట్, మీడియాలో ప్రచురింపబడిన, ఎలక్ట్రానిక్ మీడియా లో టెలిక్యాస్ట్ అయిన వార్తలను మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై, పెయిడ్ న్యూస్ పై నిరంతర నిఘా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంసిఎంసి మెంబర్ సెక్రెటరీ బాల కొండయ్య, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం మేనేజర్ సుధాకర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటు వేసి ఎమ్మెల్యే మధుని గెలిపించండి - ఎంపి గురుమూర్తి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజక వర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను ఆదరించి, మరొక్కమారు బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఓటు వేసి వైసిపిని గెలిపించాలని తిరుపతి ఎంపి గురుమూర్తి ఓటర్లను అభ్యర్థించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి మండలం లోని, వేడాం పంచాయతీలోని, వేడాం,హరిజనవాడ, అరుంధతీ వాడ,ఎస్.టీ కాలనీ గ్రామాలలో జగనన్న చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియచేస్తూ ఎంపీ గురుమూర్తి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వీరికి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పవిత్ర రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 30 సంవత్సరాలు లేని అభివృద్ధి మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసి చూపించాన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణ రెడ్డి, సర్పంచ్ రమణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరమణయ్య, వెంకట్ క్రిష్ణయ్య, చలపతి, వెంకీ, శివ, సురేష్, ఆనంద్, నరేంద్ర, అన్నయ్య, శ్రీరం, సుమతీ, చిన్న రామయ్య, మునిరత్నం రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, సాయి కుమార్, ఈశ్వర్ రెడ్డి, గంగి రెడ్డి, భూషణ్ యాదవ్, రవీంద్ర రెడ్డి, సురేంద్ర యాదవ్, గురునాధం, వయ్యాల మనోహర్ రెడ్డి, చంద్ర రెడ్డి, మధుమోహన రెడ్డి, సుధాకర్ రెడ్డి, మనోహర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లపై

దాడి హేయమైన చర్య

టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై వైసిపి అల్లరి మూకలు రాళ్ల దాడి చేయడానికి ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని ప్రత్యేక సమావేశంలో టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ప్రజలు లేక వస్తే ఓర్చుకోలేక మరి వారిపై రాళ్ల దాడి చేయించింది జగన్మోహన్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కాదా అని సూటిగా ప్రశ్నించారు. గాజువాకలో చంద్రబాబుపై రాళ్ళు వేయడానికి ప్రయత్నం చేయడాన్ని పవన్ కళ్యాణ్‌పై రాళ్ళు వేయడానికి ప్రయత్నం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరి తక్షణం గవర్నర్ కలుగజేసుకొని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సైకో అరాచక అప్రజా స్వామిక విధానాలతో కూడినటువంటి జగన్మోహన్ రెడ్డి పరిపాలను బర్త్ అఫ్ చేసి కేంద్ర ఎన్నికల సంఘం ఆధీనంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి తో పాటు పార్లమెంట్ బీసీ ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి, పార్టీ నాయకులు నిరంజన్, వెంకటయ్య, బాలాజీ, శ్రీనివాసులు, మునీంద్ర యాదవ్, నల్ల పాలెం సుబ్రహ్మణ్యం, శివ, రమణ తదితరులు పాల్గొన్నారు.

నా బిడ్డ ను గెలిపించండి- అభివృద్ధి చేసి చూపిస్తాడు: మాజీ మంత్రి రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర –బాలాయపల్లి : మీరందరూ మంచి మనసుతో ఆలోచించి తన కుమారుడు రామ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే మీరు పిలిస్తే పలుకుతానని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్య లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండ లంలోని అంబలపూడి, నిండలి, వాక్యం గ్రామాలలో విస్తృతంగా వైస్సార్సీపీ మండల కన్వీనర్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీరే చూశారు. అభివృద్ధి ఎవరు చేశారో మీకే తెలుసు. వెంకటగిరి నియోజకవర్గంలోని బాలాయపల్లి మండలాన్ని నేదురుమల్లి కుటుంబం ఉన్నప్పుడే అభివృద్ధి చేశాం ఇప్పటికీ అలానే ఉంది.గతంలో పరిపాలించిన వాళ్ళు ఏం చేశారు అంటూ సూటిగా ప్రశ్నిం చారు. బాలయపల్లి మండలంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అనే చందం గా కనిపిస్తుందని ఆరోపించారు. కొంతమంది వస్తారు గారడి మాట లు చెప్తారు వాళ్ళని నమ్మొద్దు... మీకు నేదురు మల్లి అంటే ఓ నమ్మకం ఉంది ఆ నమ్మకాన్ని వమ్ము చేయమని మాటిచ్చారు. ఎప్పుడైనా నాతో నేరుగా మీరు మాట్లాడొచ్చు. ఈ పవిత్రమైన ఓటు రామ్ కుమార్ రెడ్డి కి వేసి గెలిపిస్తే మీ మీ గ్రామా లన్నీ అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ వెందోటి. కార్తీక్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు వెంకటరమణారెడ్డి,పల్లంటి.రాంబాబు నాయుడు, దుర్గా ముని వెంకటేశ్వర్లు నాయుడు, సముద్రాల శంకరయ్య నాయుడు గోపాల్ యాదవ్, మల్లెల వెంకటేశ్వర్లు నాయుడు, నిండలి సర్పంచ్ కిష్టయ్య, రత్నం రాజు, నంద రాజు, కొమ్మి మునేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

వైకాపా నుండి టిడిపిలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర – పాకాల : పాకాల ,చిన్నగొట్టిగల్లు , ఎర్రా వారి పాలెం మండలాల నుండి భారీ సంఖ్యలో వైసిపి కి చెందినవారు సోమవారం టిడిపిలో చేరారు .పాకాల మండలం, పులివర్తి వారిపల్లెలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్వగృహం నందు పాకాల మండలం చిన్న గోర్పాడు గ్రామపంచాయతీ కొత్త వడ్డిపల్లి చెందిన మధు, వెంకటేష్ ,నరసింహులు, హరి చిన్నగొట్టిగల్లు మండలం చిట్టి చర్ల పంచాయతీకి చెందిన 20 వైసీపీ కుటుంబాలు, ఎర్రవారిపాలెం మండలం నెరబైలు పంచాయతీ చింతకాయల హరిజనవాడకు చెందిన 50 వైసీపీ కుటుంబాలు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు.. పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీలో చేరిన వారన్నారు. కష్ట కాలంలో తనను నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని...కొత్త, పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కలసి పార్టీ విజయం కోసం పని చేయాలన్నారు. తను నమ్మి పార్టీలోకి వచ్చిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటారని పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల, చిన్నగొట్టిగల్లు , ఎర్రా వారి పాలెం మండలాలకు చెందిన టిడిపి, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

21వ వార్డులో ఎన్నికలకు ప్రచారం

విశాలాంధ్ర – వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో ఈ రోజు శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంబించిన వెంకటగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ కన్వీనర్ మరియు 21వ వార్డు కౌన్సిలర్ గుమ్మళ్ళపు ఢిల్లీ బాబు మేమందరం సిద్ధం అంటూ 21 వార్డు లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుమ్మళ్ళపు ఢిల్లీ బాబు మాట్లాడుతూ త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమం లో భాగంగా ఏం ఎల్ ఏ అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మరియు పిఎంపి అభ్యర్థి మద్దెల గురుమూర్తిమే 13 వ తారీకున జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ను ఫ్యాన్ గుర్తు పై వేసి గెలిపించాలని కార్యకర్తలు పార్టీ శ్రేణులతో కలసి ప్రచారం. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌస్ బాషా తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ తాజుద్దీన్ , వైఎస్ఆర్ సీపీ నాయకులు హనుమంతు,అనంతకుమార్ కేశవులు ,మునిరాజ సుబ్రమణ్యం ,రబ్బని ఖాదర్ బాషా,మురళీ ,రియాజ్ ,విజయ బాబు , చక్రి గారు,సతీష్, మరియు వై సి పి మహిళామణులు హాజీరా బేగం , సుహాషిణీ , షాకీరా మరియు అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

విశాలాంధ్ర – పాకాల : పాకాల మండలంలో పనిచేస్తున్న వాలంటీర్లలో 133 మంది వాలంటీర్లు సోమవారం ముకుమ్మడిగా రాజీనామా చేశారు. సోమవారం వాలంటీర్లందరూ ఎంపీడీవో కార్యాలయం చేరుకుని తమ రాజీనామాలను ఎంపీడీవో నాగేంద్ర బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తమకు వైకాపా ప్రభుత్వం అంటే అభిమానమని, రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాలని కోరుకుంటున్నట్లు తెలిపారు . వాలంటీర్లుగా ఉంటే ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వీలులేదని కావున వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేశామని,ఇకపై ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని ఎన్నికల్లో వైకాపా విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పంచాయతీల వాలంటీర్లు పాల్గొన్నారు.

కలిమిలి రాం ప్రసాద్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేత

విశాలాంధ్ర– వెంకటగిరి: వైఎస్ఆర్సిపి బహిష్కృత నేత కలిమిలి రాంప్రసాద్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు లిమక్కిలి రామచంద్రారెడ్డి (%వీ=జ% రెడ్డి), వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి కలిమిలితో చర్చల్లో పాల్గొన్నారు అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఆర్సి రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభిప్రాయ బేధాల కారణంగా కొంతకాలంగా కలిమిలి పార్టీకి దూరంగా ఉన్నారని వాటిని పరిశీలించాలని రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరగా 15 రోజుల వ్యవధి అడిగినట్లు తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఈ మూడు నియోజకవర్గాల్లో పార్టీలోనే అసంతృప్తి వాదులతో చర్చలు జరిపి సవరించినట్లు తెలిపారు రెండు రోజుల్లో రామ్ కుమార్ రెడ్డి కలిమిలితో కలిసి మాట్లాడతారని పార్టీ కోసం పని చేసే వారిని ఎప్పుడూ వదులుకోదని పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన ఎలాంటి నాయకులను పార్టీ వదులుకోదని. వారికి తగిన ప్రాధాన్యం తగిన గుర్తింపు ఇస్తుందని తెలిపారు అనంతరం నియోజకవర్గం 163 పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ కలిమి రాంప్రసాద్ రెడ్డి సేవలు పార్టీకి ఎంతో అవసరం విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకో పోవడంతో వారు వెంటనే స్పందించి తిరిగి పార్టీలోకి తీసుకోమని ఆదేశించడంతో ఈరోజు పార్టీలో తీసుకున్నట్లు తెలిపారు.. అనంతరం కలిమిలి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మొదటినుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని ఇప్పుడు కూడా పార్టీ కోసం కష్టపడి పని చేసి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి చేసి కార్యక్రమంలో నేను కూడా పాలుపంచుకుంటానని తెలిపారు.

ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వండి

సామిరెడ్డి పల్లె ఓటర్లకు పులివర్తి నాని అభ్యర్థన

విశాలాంధ్ర -పాకాల : వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని పాకాల మండలం సామిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ ప్రజలను అభ్యర్థించారు. సోమవారం సామి రెడ్డి పల్లె గ్రామపంచాయతీ లోని సామిరెడ్డిపల్లి ,సామిరెడ్డిపల్లి హరిజనవాడ, తోటపల్లి ,కోన పరెడ్డిపల్లి, కోనపరెడ్డిపల్లి హరిజనవాడ ,బండ పాకాల ,బండ పాకాల హరిజనవాడ ,హసన్ పురం గ్రామాలలో పులివర్తి నాని ఇంటింటికి వెళ్లి అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పాకాల మండల వాసినే నని గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయానని ఈసారి ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది తెలుగుదేశం పార్టీ యేనని చంద్రగిరి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తానేమిటో చూపుతానన్నారు. తాను మాటలు చెప్పే వ్యక్తిని కాదని , చేయాల్సింది చేతల్లో చేసి చూపుతానని తనను ఒక్కసారి నమ్మి గెలిపించాలన్నారు. తనతోపాటు తమ కుటుంబ సభ్యులందరూ సామి రెడ్డి పల్లి పంచాయతీలోని ప్రతి గడపకు వచ్చి ఓట్లు అభ్యర్థించారని కావున వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి ,జనసేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై దర్శనమిచ్చిన సీతా లక్ష్మణ సమేత శ్రీరాములు.

(ఫోటో 47)

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం శ్రీనివాసమంగా పురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని సీతా లక్ష్మణ సమేత శ్రీరాములు మరియు హనుమంతులు స్వామి బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యమ్.గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,అర్చకులు: డి.వి.మురళి కృష్ణమాచార్యులు స్వామి,రవిచంద్రన్ స్వామీ అధ్యాపక ,డాక్టర్ ఇల్లందు లక్ష్మీ రాజేష్ స్వామీ పరిచారిక,నల్లురి విష్ణు మూర్తి స్వామీ పరిచారిక,ప్రభాకర్,మోహన్ నాయుడు, సెక్యూరిటీ సిబ్బంది, ఆలయ సిబ్బందిపాల్గొన్నారు.

క్లెయిములను 22వ తేదీ లోపు పరిష్కరించాలి

ఇంటిగ్రేటెడ్ ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి : ఓటర్ల జాబితాకు సంబంధించి ఈ నెల 14 వ తేదీ వరకు వచ్చిన ఫారం -6 క్లెయిములు , ఫారం - 8లో చిరునామాల మార్పు కొరకు సంబందించి వచ్చిన క్లెయిములను సంబందిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ఈ నెల 22 వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశించారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లాలోని ఈ.ఆర్.ఓ, ఎ.ఈ ఆర్.ఓ లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబందించి ఈ నెల 14 వ తేదీ వరకు వచ్చిన ఫారం -6, ఫారం - 8 లో చిరునామాల మార్పు కొరకు వచ్చిన క్లెయిములను 22 వ తేదీ లోపు పరిష్కరించాలని అన్నారు. తదనుగుణంగా ఎన్నికల నామినేషన్లు ఆఖరు తేది 25 నాటికి ఇంటిగ్రేటేడ్ ఓటర్ల జాబితా సిద్ధం కావాల్సి ఉంటుందనీ కలెక్టర్ ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఈ.ఆర్.ఓ., ఎ.ఈ ఆర్.ఓ లు ఎలెక్టోరల్ రోల్స్ నోడల్ అధికారి దేవేంద్ర రెడ్డి హాజరయ్యారు.

దేశ రాజకీయ చరిత్రలో సీఎం జగన్ పాలన సువర్ణ అధ్యాయం

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజాభిమానం వెల్లువెత్తింది. మా కోసం.. మా ఊరికి.. మా మోహిత్ రెడ్డి విచ్చేసారంటు హోరెత్తించారు. సోమవారం తిరుచానూరు, యోగిమల్లవరం పంచాయతీలలో వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో జన ప్రవాహం కనిపించింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అడుగడుగునా నీరాజనాలు పలికారు. గజ మాలలతో ఘనంగా సత్కరించారు. పూల వర్షం కురిపిస్తూ ఆత్మీయతను చాటుకున్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆత్మీయ పలకరింపులతో జనం పులకించిపోయారు. అవ్వా తాతా.. అక్కా చెల్లెమ్మా.. అన్నా బాగున్నారా అంటూ పలకరించారు. అక్క చెల్లెమ్మలు సొంత అన్నదమ్ముడు తమ కోసం వచ్చినట్లుగా భావిస్తూ హారతులు ఇచ్చి అభిమానాన్ని కనబరిచారు. జగన్ నినాదాలతో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. మా నమ్మకం నువ్వే జగన్.. జగనన్నే మా భవిష్యత్తు అనే నినాదాలతో మారుమోగింది. ఇంటింటి ప్రచారంలో ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. తమ భవిష్యత్తు మరింత గొప్పగా ఉండాలంటే.. తమకు చక్కటి పాలన అందించిన జగనే మళ్లీ సీఎం కావాలని యువత నినదించారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన "మేమంతా సిద్ధం" బస్సు యాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే వైఎస్సార్సీపీ ప్రభంజనం కనిపిస్తోందన్నారు. వైఎస్సార్సీపీ మరోసారి విజయ డంకా మోగించడం ఖాయమన్నారుకరోనా వంటి కష్ట కాలంలో పరిస్థితి దారుణంగా ఉన్న సందర్భంలో కన్నెత్తి కూడా చూడని ప్రతి పక్ష నాయకుడు నేడు ఓటు అడిగే అర్హత లేదని విమర్శించారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవా త్మక సంస్కరణలు తెచ్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ, జిల్లాలను పునర్ వ్యవస్థీకరించి పరిపాలనను వికేంద్రీకరించి ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు, యోగిమల్లవరం వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు బొజ్జల కుటుంబం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు పారిశ్రామికంగా, ఇటు వ్యవసాయ పరంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబం అభివృద్ధికి మారుపేరుగా నిలిచిందని టీడీపీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు కొనియాడారు. అభివృద్ధికి బాటలు వేసి, శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఉపాధి అవకాశాలకు కల్పతరువుగా తీర్చిదిద్దిన స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరె ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జయరాంరావు వీధిలో గోపాలకృష్ణా రెడ్డి చిత్రపటానికి పూజలు చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ తను ప్రాతినిధ్యం వహించిన ముప్పై సంవత్సరాల కాలంలో శ్రీకాళహస్తి పట్టణానికి ఆనుకొని ఉన్న స్వర్ణముఖి నదిపై మూడు బ్రిడ్జిలను నిర్మించడానికి కృషి చేసిన గొప్ప పరిపాలనాదక్షుడు గోపాలకృష్ణా రెడ్డి అని కొనియాడారు. అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటు విభజిత రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పంచాయతీ రాజ్ శాఖ రోడ్లను రోడ్లు భవనాల శాఖకు మార్చి సిమెంట్ రోడ్లుగా, తారు రోడ్లుగా అభివృద్ధి చేసిన గోపాలకృష్ణా రెడ్డి గారు అభివృద్ధికి నిజమైన పర్యాయపదంగా చెప్పవచ్చు అని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి కొనియాడారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరె మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీకాళహస్తి పట్టణ భవిష్యత్ అవసరాలను తీర్చడానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, పట్టణ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం, ఉన్నత స్థాయి విద్యాలయాల ఏర్పాటు, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవసరమైనన్ని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప దార్శనికుడు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావుతోపాటు సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ బాషా, షేక్ రియాజ్, సులేమాన్, సయ్యద్ ఆదిల్, సమద్, బిసి విభాగం నాయకులు గణేష్, రమేష్, ఉదయ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డిని ఆశీర్వదించండి - చెవిరెడ్డి లక్ష్మి

విశాలాంధ్ర - చంద్రగిరి: మీ బిడ్డగా మోహిత్ రెడ్డి మీ అందరికీ అందు బాటులో ఉంటాడు ఒక్క సారి ఆశీర్వదించండి అని చంద్రగిరిలో ఓటర్లను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అభ్యర్థించారు. చంద్రగిరి పంచాయతీ విజయనగర కాలనీ, బజారు వీధి, నూకలగుంట కాలనీ లలో సోమవారం మీ తోనే మీ మోహిత్ కార్యక్రమంలో గ్రామస్తులతో మమేకమై చెవిరెడ్డి లక్ష్మీ ప్రచారం నిర్వహించారు. చెవిరెడ్డి లక్ష్మీ తన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా కోరుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను లను కలసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న మోహిత్ రెడ్డికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆదరించాలని కోరారు. చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కష్టకాలంలో మమ్మల్ని ఆదుకున్నారని, పండగొచ్చినా కష్టమొచ్చినా ప్రతి కుటుంబానికి చెవిరెడ్డి కుటుంబం అండగా ఉండేదని ఆ కుటుంబంను ఆదరించడం మా బాధ్యతని మహిళలు చెవిరెడ్డి లక్ష్మికి తెలియజేశారు. అత్యధిక మెజారిటీతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంట చెవిరెడ్డి లక్ష్మికి మంగళహారతులు ఇచ్చారు. అంతకు ముందు వైఎస్ఆర్సిపి నాయకులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీతోనే టీఆర్ కండ్రిగ ఏఏడబ్ల్యూ అభివృద్ధి సాధ్యం

సుమారు 100 మంది టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండలం తడుకు గ్రామపంచాయతీ టిఆర్ కండ్రిగ లో వైసీపీకు భారీ షాక్ కగిలింది.టిఆర్ కండ్రిగ కు చెందిన 100 మంది అధికార వైసీపీ ను వీడి పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంచార్జ్ గంజి మాధవయ్య, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.. వీరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఈ సందర్భంగా టీఆర్ కండ్రిగ ఏఏడబ్ల్యూ వాసులు భానుప్రకాష్ వారితో మాట్లాడుతూ తడుకు ఎంపీటీసీగా గెలిచిన సుబ్బరత్నమ్మ గంగాధరం తమను ఏమాత్రం సంప్రదించకుండా టిడిపిని వీడి వైసీపీలో చేరారని వాపోయారుగత తెలుగుదేశం ప్రభుత్వంలో పంచాయతీలోని అన్ని గ్రామాలలో రోడ్లు కాలువలు నిర్మించినా.టి ఆర్ కండ్రిగ ఏఏడబ్ల్యూ లో మాత్రం మంజూరైన రోడ్లను వేయకుండా గంగాధరం అడ్డుకున్నారని పేర్కొన్నారు తామంతా తెలుగుదేశం పార్టీలో కొనసాగి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారుటిఆర్ కండ్రిగ ఏఏడబ్ల్యూ గ్రామస్తులతో భాను ప్రకాష్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి యాదవ్, పుత్తూరు రూరల్ మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, నాయకులు ఆదిమందడి, అమర్నాథ్, నరసింహులు, గోపిరెడ్డి, కేశవులు, జనసేన నాయకుడు వెంకటముని, రవి,హరి, రమేష్, వినోద్, విజయ్ కుమార్, ఎమ్మెస్ రవి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు వైసీపీ నుంచి టిడిపిలో చేరిన వారు రఘురామయ్య, మునస్వామి,బొబ్బిలి, నారాయణ, సుబ్రమణ్యం, సుబ్బరామయ్య నాగభూషణమ్మ, చెంగమ్మ, మోహన్, కృష్ణయ్య, హేమాచలం, ఈశ్వరమ్మ, ధనమ్మ, . మురళి, బసవయ్య, రాఘవ, సుగుణమ్మ పాల్గొన్నారు.

తడ లో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - తడ : మండలం కేంద్రమైన తడ లో వైఎస్ఆర్సీపీ నూతన పార్టీ కార్యాలయం ను శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదు గా ఘనంగా ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమం ను తడ మండల వైఎస్ ఆర్సీపీ కన్వీనర్ మరియు తడ సర్పంచ్ ఆర్మగం ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేనాటి రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త జగనన్న అమలు పరచిన సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది అని మరోసారి సంక్షేమ పథకాలు ప్రజలకు చెంతకు చేరువ కావాలంటే జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని ప్రజలకు వివరించి మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త కు వుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తడ మండల ఎంపీపీ రఘు, తడ మండల వైస్ కన్వినర్ రమేష్ రెడ్డి, తడ మండల సీనియర్ నాయుకులు మురుగన్ రెడ్డి, వాసు మొదలయార్, క్రిస్టియన్ మైనారటి అధ్యక్షులు జాన్ శశి కుమార్ , తడ మండల యూత్ ప్రసిడెంట్ తిరుమలై రెడ్డి ,మాజీ బీసీ సెల్ అధ్యక్షులు మునస్వామి రెడ్డి, తడ మండలం వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు , సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సచివాలయం కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, సోషల్ మీడియా సైనికులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వసుమతి దేవి ఆశయాలను కొనసాగిస్తాం

- ఆమే ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

విశాలాంధ్ర-తిరుపతి: సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు పిలుపునిచ్చారు .సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణసతీమణి దేవో వసుమతి దేవి వర్ధంతి సందర్భంగా నగరి సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కామ్రేడ్ వసుమతి దేవి చిత్రపటానికి ఘనంగా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ చిత్తూరు జిల్లా గానే రాష్ట్రంలో గాని విస్తరించడంలో కీలక పాత్ర పోషించింది కార్యకర్తలను తన సొంత బిడ్డల్లాగా చూసుకొని చారదీసి ఉద్యమ పట్ల సాహిత్య పరంగా వారిని నైవే తీర్చిదిద్దరంలో కీలక పాత్ర పోషించారు అటు పార్టీని బ్యాలెన్స్ చేస్తూ ఈ రోజు నారాయణ గారు జాతీయస్థాయిలో ఎదగడానికి ఆమె పాత్ర కీలకమైనది. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న పేదల సమస్యల పైన కార్మిక సమస్యల పైన ప్రధానంగా మహిళా సమస్యల పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించింది. అనేక రకమైన పోరాటాల్లో కార్యకర్తలను కాపాడుతూ వారికి అండగా ఉంటూ ఉద్యమ నిర్మాణంలో భాగస్వాములైనారు. కావున ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజలు కు నిత్యం అందుబాటులో ఉన్నప్పుడు అప్పుడే ఆమెకు నిజమైన నివాళులర్పించిన వారులము అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జనార్ధన్ సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదన్నయ్య కోదండయ్య సిపి పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఏ ఐ టి సి నాయకులు మురళి నాగరాజు విజయ్ కుమార్ సతీష్ రాజేంద్ర నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి..!

- తృటిలో తప్పిన ప్రమాదం -ప్రమాదం పై అనుమానం

-విచారణ జరిపించాలని జనసేన డిమాండ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జిడినెల్లూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా థామస్ రోడ్డుప్రమాదంలో గాయపడ్డారని పార్టీ నేతలు చెప్పారు. వివరాలలోకి వెళితే....ఈనెల 14 వతేదీ జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలోని వెదురుకుప్పం మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ లో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈక్రమంలో అదే రోజు రాత్రి బయలు దేరి చెన్నై కి వెళుతుండగా మార్గమధ్యంలో అర్ధరాత్రి సమయంలో రోడ్డు ప్రమాదం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో థామస్ వెళుతున్న కారు డివైడర్ ఢీకొని ముందు భాగం నుజ్జు అయిందని చెప్పాడు. దీంతో అందులో ప్రయాణిస్తున్న డా థామస్ కు మెడ భాగం గాయం అయినట్లు చెప్పారు. చెన్నై లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాంన్నారు. ఈ ప్రమాదం పై తెలుగు తమ్ముళు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాను ప్రయాణిస్తున్న కారును ఓ లారీ వెంబడించి ందని ఈ ప్రమాదం పై పలు అనుమానాలు ఉన్నా యని,పోలీ సులు విచారణ జరిపించాలని జనసేన జిడినెల్లూరు ఇంచార్జి పొన్నా యుగుందర్, టిడిపి నేతలు అంటున్నారు. థామస్ త్వరలోనే కోలుకోవాలని పలువురు తమ్ముళ్లు కోరుకుంటున్నట్లు చెప్పారు. ఏదిఏమైనా రోడ్డు ప్రమాదం తృటిలో పెనుప్రమాదం తప్పిపోవడం తో తెలుగు తమ్ముళ్లు ఊపిరి పీల్చుకున్నారు. వ్యయప్రయాసలకు ఓర్చి చెన్నై కి పార్టీ శ్రేణులు రావద్దని తానే కార్వేటినగరం మండలం తన సొంత ఇంటికి చేరుకుంటామని డా థామస్ చెప్పినట్లు టీడీపీ నేతలు చెప్పారు.

విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలి :ఏఐటీయుసి

- ఎస్ఈకి సీఎండికి వినతిపత్రం సమర్పించిన నాయకులు

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో గల ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో సీఎం డి ఎస్ ఇ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ కు ఇస్రో పద్ధతి ద్వారా వేతనాలు చెల్లిస్తామని గతంలో ఇచ్చిన హామీని నేటి వరకు అధికారులు అమలు చేయడం లేదని ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ పద్ధతిలో ఇస్తామని అది అమలుకు నోచుకోలేదని అలాగే 10ం2=12 పని దినాలు పెంచాలని పరిశీలన చేస్తామన్న అధికారులు ఇంకా పరిశీలన చేసి సమస్యను పరిష్కరించడం లేదని ఏఈలు కాంట్రాక్టర్లు 5గానీ 6 తారీకు అల్లా బిల్ కంప్లీట్ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఇది సాధ్యం కాదని 10 ప్లస్ 2 అమలు చేయాలని కోరడం జరిగిందని అలాగే అగ్రిమెంట్ ప్రకారం ు3- 60 పైసలు పీస్ రేట్ అని ఉన్న దీనిని -4- 10 పైసలుగా పెంచాలని కోరుతున్నామని ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడం కోసం వెంటనే అధికారులు స్పందించి మీటర్ రీడర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మూడు నెలలుగా జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని మాకు జీతాలు వెంటనే ఇవ్వాలి అని మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఎన్నికల తర్వాత పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం అవుతామని వారు అన్నారు. సూపరింటెంట్ ఇంజనీర్(ఎస్ ఇ)వాసు రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు,మునిరెడ్డి, శేఖర్, వర్మ. ఉమా శంకర్ రెడ్డి మరియు మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు .

ఆంధ్రప్రదేశ్ పున: నిర్మాణం

చంద్రబాబుతోనే సాధ్యం

చంద్రబాబు గెలుపు కోసం కంకణ బద్దులై పనిచేస్తాం

ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్స్ చైర్మన్ జి. పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - పలమనేరు : ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణము చంద్రబాబుతో సాధ్యమని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ చైర్మన్ పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి స్వగృహంలో సోమవారం చంద్ర బాబు గెలువు - పెన్షనర్ల పిలుపు పేరుతో ముద్రించిన కరపత్రాలను మాజీ మంత్రి అమర్నాథరెడ్డి మరియు చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గు మళ్ల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2014 సంవత్సరంలోరాష్ట్ర విభజన అనంతరం తీవ్ర ఆర్థిక లోటుతో నవ్యాంధ్ర పాలన ప్రారం భమైంద న్నారు. చంద్రబాబు నాయకత్వంలోమరరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విభజన హామీల అమలులో శరవేగంగా కదిలి కొత్త పెట్టుబడులను తీసుకొచ్చి విద్యా,ఉపాధి, ఆరోగ్యము, వాణిజ్య, సేవా, మరియు సంక్షేమ అభివృద్ధి రంగాలతో పాటు ఐటీ రంగాలలో అభివృద్ధి సాధిస్తున్న వేళ 2019లో మారిన రాజకీయ పరిణామాలతో అన్ని రంగాలు సంక్షోభంలో కోరుకుపోయా యన్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పటికీ రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక లోటును లెక్కచేయకుండా ఆనాడు చంద్రబాబు 43% ఫిట్మెంట్తో పదోవ పిఆర్సి ఇవ్వడం, 10 నెలల పిఆర్సి అరియర్స్ 2000 కోట్లు ఒకేసారి పెన్షనర్స్ కు చెల్లించరన్నారు. రిటైర్ అవుతున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ తేదీకి 15 రోజులు ముందుగానే ట్రెజరీలో బిల్లులు సబ్మిట్ కొరకు అనుమతి ఇచ్చేందుకు ప్రత్యేక జీవో ఇచ్చి రిటైర్ అయిన నాడే పెన్షన్, గ్రాడ్యుటీ,కమ్యూటేషన్, గ్రూప్ ఇన్సూరెన్స్, జిపిఎఫ్, అయ్యో లీవ్ ఎన్ క్యాష్మెంట్ చెల్లించి సగవురవంగా ఉద్యోగులుకాన్ని రైతులు సకాలంలో చంద్రబాబు నాయకత్వంలో అందించడం జరిగేద న్నారు. 2019 నుంచి 2024 మధ్య పెన్షనర్ల పరిస్థితి గమనిస్తే ఒకటవ తేదీన పెన్షన్ రాక టెన్షన్ పడుతూ పదో తేదీ నుండి 20వ తేదీ వరకు ఎదురు చూస్తూ పెన్షన్ వస్తే చాలు అనే స్థాయికి వచ్చామన్నారు. పెన్షనర్ల పరిస్థితే ఇలా ఉంటే ఇక సాధారణ పౌరులు పెరిగిపోయిన నిత్యవసర నీత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు,ఇంటి పన్ను, చెత్త పన్ను, విజయ్ చార్జీలో అదనప చార్జీల పేరుతోఆర్థిక సంక్షోభాలకు గురికాబడి మానసింగా కృంగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, యువత అందరూ ప్రజా శ్రేయస్సు దృష్ట పారదర్శక పాలన కొరకు చంద్రబాబు నేతృత్వంలోని అభ్యర్థులను అన్ని నియోజకవర్గాలలో బలపరిచి గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ కన్వీనర్ గురవయ్య, కోఆర్డినేటర్ విస్ డమ్ చౌదరి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు కృష్ణమనాయుడు, పంచాయతీరాజ్ రిటైర్డ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మీడియా కో ఆర్డినేటర్ వినోద్ తదితరులు ఉన్నా రు. జగన్ ను రాజకీయంగా ఇంటికి సాగనంపాలిమాజీ మంత్రి అమర్ పిలుపుజగన్ అధికారం రావడానికి ప్రధాన కారణమైన ఉద్యోగులను కూడా జగన్ రెడ్డి మోసం చేశారని రాజకీయంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు జగన్ ను ఇంటింకి సాగనంపితేనే రాష్ట్ర భవిష్యత్ సాధ్యమని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికలలో ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులతో పాటు సామాన్యులకు ఇచ్చిన హామీలను జగన్ రెడ్డి తుంగలో తొక్కారని తన మోసపూరిత హామీలతో అందరిని మోసం చేశారన్నారు. నేడు సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించడానికి చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

అశేష జనవాహిని మధ్య

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సోమవారం సాయంత్రం...స్థానిక ఐదవ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పుల్లూరు అమరనాధ రెడ్డి ఆధ్వర్యంలో...ఆరవ డివిజన్‌లో టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో...ఏడవ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు చిమటా రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. అశేష జనవాహిని మధ్య భూమన కరుణాకర రెడ్డి ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఎన్నికల ప్రచారానికి ప్రజలు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఎన్నికల ప్రచారం జరిగిన కొర్లగుంట వీధు లన్నీ మహాజన సంద్రంగా మారాయి. తమ అభిమాన నేత భూమన కరుణాకర రెడ్డికి గడప గడపలో స్థానికులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా సత్కారాలు చేస్తూ ఆత్మీయ స్వాగతం పలి కారు. ఈ నేపథ్యం లోనే భూమన కరుణాకర రెడ్డి ఇంటింటా కర పత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. జగనన్న ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే... అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెట్టింపు స్థాయిలో అమలు అవుతాయన్నారు. తిరుపతి ఎమ్మెల్యేగా భూమన అభినయ్ కే ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించు చ్కోవాలని అభ్యర్థించారు. చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ కూటమిని చిత్తుగా ఓడించాలని భూమన కరుణాకర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణా రెడ్డి, తిరుత్తణి శైలజ, దూది కుమారి,అనిల్ కుమార్ కో ఆప్షన్ సభ్యులు మట్లి వెంకట రెడ్డి, శ్రీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రా రెడ్డి, లోకేష్, నారాయణ రెడ్డి, లక్ష్మిపతి, హరి రెడ్డి, ప్రసాద్, శీను యాదవ్, ప్రసాద్, దాము, వెంకటేష్, ప్రసాద్, డిల్లీ, బాబు, చక్రీ రాయల్, కానుగల అజయ్ కుమార్, వై నరేంద్ర, తంజావూర్ లోకేష్, విజయా రాయల్, జగదీష్, ఈశ్వర్ యాదవ్, శీను, భాస్కర్, ఆరె అజయ్ కుమార్, పోలిరెడ్డి నాగిరెడ్డి, దొడ్డారెడ్డి మురళి రెడ్డి, సయ్యద్ అహ్మద్ ఖాదిరి, మునిశేఖర్ రాయల్, మణ్యం మునిరెడ్డి, కేఎమ్ సత్యా, బెల్లం రమేష్ రాయల్, దూది శివారాయల్, పాముల రమేష్ రెడ్డి, మాకం చంద్ర, ఖాశీం, గల్లా కవితా రాయల్, వంశీ కృష్ణ, నాదముని, దేవదానం, పుష్పా యాదవ్, సిద్ధయ్య యాదవ్, మనుబోలు మధు రాయల్, కంకణాల రమేష్ నాయుడు, వెలకచర్ల గోపాల్ రెడ్డి, మల్లం రవికుమార్ రెడ్డి, చందు రాయల్, అరుణ్ కుమార్, లప్లీ వెంకటేష్, చింతా రమేష్ యాదవ్, విజయ లక్ష్మి రాయల్, బొగ్గుల వెంకటేష్, పెరుగు బాబు యాదవ్, చింతా భరణీ యాదవ్, రాజేశ్వరి,మునిరాజ, తాళ్లూరు ప్రసాద్, బస్వా బాల సుబ్రమణ్యం, ప్రమీల పాల్గొన్నారు.

పోలింగ్ సామాగ్రిలో 56 వస్తువులు తప్పనిసరిగా ఉండాలి

- పిఓ,ఏపీఓల శిక్షణలో తహసిల్దార్, సహాయ ఎన్నికల అధికారి రామాంజనేయులు

విశాలాంధ్ర- సత్యవేడు:పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రానికి వెళ్లేటప్పుడు 56 వస్తువులు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని సత్యవేడు తహసిల్దార్, సహాయ ఎన్నికల అధికారి రామాంజనేయులు సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో పోలింగ్ సామాగ్రి, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భ ంగా సహాయక ఎన్నికల అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ పోలింగ్ రోజుకు ముందు ఎన్నికల అధికారులందరూ ఉదయం ఏడు గంటలకు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం వద్దకు చేరుకోవాల న్నారు. పోలింగ్ సామాగ్రిలో ముఖ్యంగా ఫారం 17ఏ,17బి17సి,ఐదు ఎలక్ట్రోరల్ మార్కెడ్ కాపీలు, స్టాట్యూటరీ,నాన్ స్టాట్యూటరీ ఫారాలు,కవర్లు,పిఓ డైరీ, డిక్లరేషన్,పేపర్ సీల్స్,మాకుపోల్ సెక్షన్

తదితర వస్తువులు ఉండాలని ఆయన వివరించారు. దీంతో పాటు పార్లమెంటు అసెంబ్లీ స్థానాలకు సంబంధించి రెండు సెట్లు ఈవీఎంలు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అలాగే పోలింగ్ రోజున కేంద్రం వద్ద స్థానిక ఆదిత్యం స్వీకరించడానికి వీల్లేదు అన్నారు. అలాగే పోలింగ్కు ముందు రోజు రాత్రి సంబంధిత ఎన్నికల అధికారులు అక్కడే బస చేసి 100 మీటర్ల లోపు నిశితంగా పరిశీలించి వారి స్వాధీనంలోకి తెచ్చుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రా ల్లో విద్యుత్ సౌకర్యం,లైట్లు,ఫ్యాన్లు,తాగునీటి వసతి,ర్యాంపు, పోలింగ్ కేంద్రం ప్రాంగణంలో షామియాన ఏర్పాటు,వైద్య సదుపాయం, పురుషులకు,మహిళలకు,సీనియర్ సిటిజన్స్కు ప్రత్యేక క్యూలైన్, దివ్యాంగులకు రవాణా సౌకర్యం,ఓటర్లకు అవగాహన కల్పించడానికి నాలుగు రకాల పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, పలువురు పివోలు,ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.